క్లుప్తంగా

ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు



వెండి చీరలో దర్శనమిస్తున్న ముత్యాలమ్మ

చిల్లకూరు : మండలంలోని తూర్పుకనుపూరులో భక్తుల కొంగు బంగారంగా వెలుగొందుతున్న ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామునే సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి నిత్యకైంకర్యాలు చేశారు. అనంతరం అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు చేసి వెండి చీర అలంకరించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ ఆవరణలో పొంగళ్లు పెట్టారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ ట్రస్టు బోర్డు చైర్ పర్సన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనమ్మ, ఈఓ నవీన్‌కుమార్ పర్యవేక్షించారు.

అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘనే




రాజా వీధిలో తొలగించని టీడీపీ తోరణాలు

గూడూరు రూరల్ : ఎన్నికలు నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి టీడీపీ నాయకులు గూడూరు నియోజకవర్గంలో నియమాలు ఉల్లంఘిస్తున్నారు. ఈ విషయం తెలిసినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు గత వారంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలతో మాటా మంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన నియమాలను ఉల్లంఘించినట్టు స్పష్టమైనా అధికారులు పట్టించుకోలేదు. అలాగే శనివారం బాలకృష్ణతో గూడూరులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు టీడీపీ నాయకులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి బాలకృష్ణకు స్వాగతం పలుకుతూ రోడ్డుకు ఇరువైపులా నిబంధనలను అతిక్రమించి జెండాలు, తోరణాలు కట్టారు. ఇందుకు అనుమతి తీసుకున్నారా లేదా అన్న విషయాలను పర్యవేక్షించాల్సిన ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు పట్టించుకోలేదు. ఆదివారం మధ్యాహ్నం వరకు వాటిని అలాగే వదిలివేశారు. చివరకు మున్సిపాలిటీ సిబ్బంది వాటిని తొలగించాల్సి వచ్చింది. టీడీపీ జెండాలను అలాగే వదిలివేయడం ఉల్లంఘన కిందకు రాదా అని ప్రజలు పెదవి విరుస్తున్నారు. దీనిపై రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్‌ను వివరణ అడగ్గా టీడీపీ జెండాల ఖర్చులను అభ్యర్థి ఖాతాలో వేస్తామని పేర్కొన్నారు.



తిరుపతి ఎంపీ, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని పరిచయం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



వెంకటగిరిలోని త్రిభువని సెంటర్ వద్ద సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సభకు వచ్చిన అశేష జనవాహిని

పోలేరమ్మ ఆశీస్సులతో.. మళ్లీ జగనన్నే సీఎం

- వెంకటగిరి వాసుల కలల సాకారం
- జగనన్నకే ప్రజల మద్దతు
- జూన్ 4న ప్రమాణ స్వీకారం
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తి

వెంకటగిరి(సైదాపురం) : వెంకటగిరి గ్రామ శక్తి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించి అదే నెలలోనే జీవో విడుదల చేసిన గొప్ప నాయకుడు సీఎం జగనన్న అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జగనన్నకు వెంకటగిరి పోలేరమ్మ ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. ఆ తల్లి చల్లని దీవెనలతో మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం వెంకటగిరి పట్టణంలోని త్రిభువని సెంటర్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడారు. జగనన్న అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు అందించి వారి గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. నేతన్న నేస్తం 5వ విడత నిధులు విడుదల సందర్భంగా వెంకటగిరికి వచ్చిన సమయంలో సీఎం ఇక్కడి ప్రజలకు వరాల జల్లు కురిపించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఒక్కో సచివాలయానికి రూ.50 లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించి స్థానికుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చారని వివరించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ వెళ్లేలా చేసి ప్రజల సమస్యలు తెలుసుకునేలా చేశారని తెలిపారు. ఈ క్రమంలో తాను 72 వేల ఇళ్లు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.

ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

వెంకటగిరి పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అమృత్ 2.0 కింద రూ.103 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. తద్వారా ప్రత్యేక పైపులైన్‌ను ఏర్పాటుచేసి తాగు నీటి కొరత లేకుండా చేస్తామని వెల్లడించారు. 102 ఎకరాల్లో నగర వనం ఏర్పాటుచేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించినట్టు తెలిపారు. కలువాయి మండలంలో 5 ఎకరాల్లో గురుకుల పాఠశాల మంజూరైందని, దానికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే తపనతో పనిచేస్తున్న జగన్నకు అండగా ఉండి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకుడు కొడవలూరు ధనుంజయ రెడ్డి, నేతలు కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, బొలిగర్ల మస్తాన్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతు శారద, కలువాయి జెడ్పీటీసీ అనీల్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జి.ఢిల్లీబాబు, కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మన్నారపు రవికుమార్‌యాదవ్, వెందోటి కార్తీక్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు నక్కా వెంకటేశ్వరరావు, న్యాయవాది ఎల్.కోటేశ్వరరావు, దొంతు బాలకృష్ణ, తంబిరెడ్డి శివారెడ్డి, సదారెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు శ్రీనివాసులు రెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరాజు, నారాయణ రెడ్డి సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న లక్ష్యం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి తెలిపారు. 65 ఫ్యాక్టరీలను తీసుకొచ్చారని, తద్వారా రూ.27 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభించిందని చెప్పారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను ఏర్పాటుచేసిన ఘతన జగనన్నకే దక్కుతుందన్నా రు. తిరుపతి జిల్లా పరిధిలో రూ.9,680 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. నాడు–నేడు కింద పాఠశాలలు, వైద్యశాలలను అభివృద్ధి చేసి నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తున్నట్టు చెప్పారు. చేసిన మేలును, జగన న్నను గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే జగనన్నను గెలిపించుకోవాలని కోరారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నేతల చేరిక



టీడీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : డక్కిలి మండలం వెలికల్లు పంచాయతీకి చెందిన టీడీపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి తోపాటు పలువురు నేతలు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

పులకించిన వెంకటగిరి

వెంకటగిరి(సైదాపురం) : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాకతో వెంకటగిరి పులకించింది. ఆదివారం 43 డిగ్రీల మండుటెండను చీల్చుకుని అభిమాన కెరటం ఎగసి పడింది. వెంకటగిరి పట్టణంతోపాటు, వెంకటగిరి రూరల్, డక్కిలి, బాలాయపల్లి, సైదాపురం, కలువాయి, రాపూరు మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ అభిమానులు, నాయకులు, మహిళలు ఉత్సాహంగా తరలివచ్చారు.

అభిమానులకు తాగునీరు, మజ్జిగ

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు విచ్చేసిన అభిమానులు, వృద్ధులు, మహిళలు, కార్యకర్తలకు వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించేలా వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వెంకటగిరి క్రాస్ రోడ్డు వద్ద నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా, త్రిభువని సెంటర్ వరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేసి నేదురుమల్లి యువసైనం ఆధ్వర్యంలో మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు.

ఘన స్వాగతం

ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటగిరికి చేరుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి త్రిభువని సెంటర్ వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఎం.గురుమూర్తి, వెంకటగిరి రాజా కుటుంబీకులు ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ.సాయికృష్ణ యాచేంద్ర, సర్వజ్ఞకుమార యాచేంద్ర, వైఎస్సార్‌సీపీ నేత నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, బొలిగర్ల మస్తాన్‌యాదవ్, మాజీ జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పాటు వెంకటగిరిలోని ప్రముఖులు ఘన స్వాగతం పలికారు.



ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు మేడపైకి ఎక్కిన అభిమానులు



త్రిభువని సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సభ వద్దకు వెళుతున్న ప్రజలు

సీఎం సభకు తరలిన నాయకులు





గూడూరు నుంచి వెంకటగిరికి బయలుదేరిన వైఎస్సార్‌సీపీ నాయకులు, రాపూరు నుంచి వెంకటగిరి వెళుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గూడూరు రూరల్ : వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వెంకటగిరిలో నిర్వహించిన సభకు గూడూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు సుమారు 1000 మంది వరకు 20 వివిధ వాహనాల్లో వెళ్లారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, అన్నం మురళీ, విద్యాసాగర్, పురుషోత్తం, నాని, మనోజ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వెంకటగిరి వెళ్లారు.

సిద్ధం సభకు భారీగా తరలిన నాయకులు

కలువాయి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంకటగిరిలో నిర్వహించిన సభకు ఆదివారం జెడ్పీటీసీ బి.అనీల్‌కుమార్ రెడ్డి నాయకత్వంలో కలువాయి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డిపాల్గొన్నారు.

డక్కిలి: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం వెంకటగిరిలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డక్కిలి మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, నాయకులు డి.రవీంద్రారెడ్డి, ఎం.నారాయణరెడ్డి, ఆర్. చిరంజీవి, వేణునాయుడు, ఆంజనేయులు, చంద్రారెడ్డి, జనార్దన్‌రెడ్డి, బాలకృష్ణ, జి.శ్రీనివాసులునాయుడు, పి.దశరథరామా రెడ్డి, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సైదాపురం నుంచి వెంకటగిరి వెళుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

బాలాయపల్లి(సైదాపురం) : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం వెంకటగిరిలో నిర్వహించిన సభకు బాలాయపల్లి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వెంకటగిరిలో రెండో విడత సిద్ధం నిర్వహించారు. ఈ సభకు రాపూరు మండలం నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు, కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైదాపురం : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వెంకటగిరిలో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు సైదాపురం మండలం నుంచి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.



బాలాయపల్లి నుంచి వెంకటగిరికి వెళుతున్న నేతలు



డక్కిలి: సీఎం సభకు వెళ్తున్న జనం

19 మంది వలంటీర్ల రాజీనామా

కోట: మండలంలోని నెల్లూరుపల్లి పంచాయతీ పరిధిలోని 19 మంది వలంటీర్లు ఆదివారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు చేరుస్తున్నామన్నారు. ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ తమపై చేస్తున్న అసత్యపు ప్రచారాలకు మనస్తాపం చెంది రాజీనామా చేసినట్టు తెలిపారు.

నిమ్మకాయలు కేజీ రూ.120



నిమ్మకాయలను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

గూడూరు రూరల్ : ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో నిమ్మదిగుబడి తగ్గింది. నీటి సౌకర్యం ఉన్న కొంతమంది రైతులు తడులు అందించడంతో కొంతమేర పంట దిగుబడి వచ్చింది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో నిమ్మకాయలకు గిరాకీ నెలకొంది. గూడూరు నిమ్మ మార్కెట్టులో శుక్రవారం కేజీ నిమ్మకాయలు రూ.120 వరకు ధర పలికాయి. 50 కేజీలు ఉన్న టిక్కీ(బస్తా) రూ.6 వేలు పలికింది. పండ్లు టిక్కీ(బస్తా) రూ.4 వేలు పలికాయి. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. గత నెలలో ఉత్తారిదిన హోలీ పండుగ నుంచి అతి తక్కువ ధర పలుకుతున్న నిమ్మ కాయలు గత నాలుగు రోజులుగా కొంత మేర ధరలు పుంజుకుంటున్నాయి. మే నెల వచ్చే సరికి టిక్కి రూ.10 వేల వరకు పలకవచ్చని రైతులు అంటున్నారు.

కండలేరులో 7.350 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలోఆదివారం నాటికి 7.350 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 210 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 35 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.


మంచి జరిగిన ప్రతి ఒక్కరూ ఆశీర్వదించండి

చిట్టమూరు (చిల్లకూరు) : సంక్షేమ పథకాలతో మంచి జరిగిన కుటుంబాల వారు ఈ ఎన్నికల్లో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కోరారు. ఆయన ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో చిట్టమూరు మండలంలోని మొలకలపూడి, చిల్లమూరు, నార్తువత్తూరు, ఆరూరు, తాడిమేడు, కోగిలి, బురదగాలి కొత్త పాళెం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయనకు మహిళలకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో సీఎం జగనన్న రాష్ట్రంలోని అర్హులకు డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.లక్షల కోట్ల లబ్ధి కలిగించారని తెలిపారు. ప్రతి కుటుంబమూ ఆర్థికంగా బలపడిందన్నారు. సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గుర్తు ఫ్యాన్‌పై ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని కోరారు. గూడూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, దువ్వూరు బాలచంద్రారెడ్డి, సీనియర్ నాయకుడు దువ్వూరు శేషరెడ్డి, చెన్నారెడ్డి బాబురెడ్డి, దువ్వూరు శ్రీనివాస్‌రెడ్డి, దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ అనపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.



తాడిమేడులో ప్రచారం చేస్తున్న మేరిగ మురళీధర్

మళ్లీ జగనన్నే సీఎం కావాలి



కోటలో ప్రచారం చేస్తున్న రేవంత్ చక్రవర్తి

కోట: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి తెలిపారు. ఆయన ఆదివారం నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డితో కలిసి కోట పంచాయతీలోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ, శ్యాంసుందరపురంలో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వారు పొందిన ప్రభుత్వ పథకాలు, లబ్ధిని వివరించారు. మాట ఇస్తే తప్పని నేత జగనన్న అని, పేదల కళ్లలో ఆనందం చూడడం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ మొబీన్, ఉపసర్పంచ్ గాది భాస్కర్, టింకర్ రవి, ప్రసాద్, ఇక్బాల్ పాల్గొన్నారు.



జమీన్‌కొత్తపాళెంలో ప్రచారం చేస్తున్న నేతలు

జగనన్న వెంటే మేమంతా

వాకాడు : జగనన్న చేసిన మేలు ఎప్పటికీ మరిచిపోలేమని, మేమంతా జగనన్న వెంటే ఉంటామని ప్రజలు నేతలకు భరోసా ఇస్తున్నారు. జెడ్పీటీసీ రౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో నేతలు ఆదివారం వాకాడు మండలంలోని వాలమేడు, జమీన్ కొత్త పాళెం గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవాలని కోరారు. నేతలు కొడవలూరు దామోదర్‌రెడ్డి, దుంపల పుల్లమ్మ, మారంరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎ.బాలాజీ, ఎంబేటి కోటయ్య, నెల్లిపూడి కోటయ్య, కుంబాల పెంచలయ్య, పామంజి పోలయ్య, ఎంబేటి పరుశురామయ్య, సుందరం పాల్గొన్నారు.

మోహిత్‌ను కలసిన వినోద్‌కుమార్ రెడ్డి



ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం తిరుపతి రూరల్ మండలం వినాయకనగర్‌లో వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికి సన్మానించిన పెళ్లకూరు మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ఓడూరు వినోద్ కుమార్ రెడ్డి

- తిరుపతి రూరల్

క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే కిలివేటి పర్యటన

దొరవారిసత్రం : మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచార రథంపై సుడిగాలి పర్యటన చేయనున్నట్లు మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి తెలిపారు. సింగనాలత్తూరు, పూలతోట, ఆనేపూడి, శ్రీధనమల్లి, తొగరాముడి, మీజూరు, మినమనముడి, తల్లంపాడు, పోలిరెడ్డిపాళెం, మొదుగులపాళెం, అక్కరపాక పంచాయతీల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు.

చిన్నారులకు అన్నదానం



భోజనం ప్యాకెట్లు అందజేస్తున్న దాతలు

దొరవారిసత్రం: మండలంలోని నెలబల్లి ఎస్టీ కాలనీకి చెందిన చిన్నారులకు ఆదివారం తడ కండ్రిగకు చెందిన శ్రీకృష్ణా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. శ్రీనివాసులు, సురేఖ దంపతుల కుమార్తె వైష్ణవ జన్మదినం సందర్భంగా అన్నదానం చేసినట్లు సంస్థ నిర్వాహకులు నాగరాజు తెలిపారు.

టీడీపీ ప్రచారం

దొరవారిసత్రం: మండలంలోని సింగనాలత్తూరు, మేలనాలత్తూరు గ్రామాల్లో ఆదివారం టీడీపీ నాయకులు ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి తమ పార్టీ అభ్యర్థికి నెలవల విజయశ్రీకి ఓటు వెయ్యాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులనాయుడు, నాయకులు జకరయ్య, షబ్బీర్, మనోహర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉదయ్ కుమార్, రాజేంద్ర, కిషోర్‌నాయుడు, పురుషోత్తం పాల్గొన్నారు.

వీబీఎస్ విద్యార్థుల ర్యాలీ



నాయుడుపేట పట్టణంలో ర్యాలీ చేస్తున్న వీబీఎస్ విద్యార్థులు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని ప్రార్థనా మందిరం నుంచి విరామకాల బైబిల్ పాఠశాల విద్యార్థులు ఆదివారం సాయంత్రం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 24 తేదీ నుంచి సోమవారం వరకు 200 మంది పిల్లలకు పైగా విరామ కాలపు బైబిల్ శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీంతోపాటు పిల్లలకు పాటలు, సంగీతం, కథలు, ఫిలిం షో తదితర కార్యక్రమాలను నిర్వహిస్తూ నైపుణ్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు వెల్లడించారు. పిల్లలతో ప్రార్థనా మందిరం నుంచి పట్టణంలో పలు ప్రధాన వీధుల్లో దైవసూక్తులు పాడుతూ పిల్లలతో ర్యాలీ నిర్వహించారు.

కండలేరులో 7.35 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 7.35 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 210 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 35 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని పరిచయం చేస్తున్న సీఎం వైఎస్ జగన్, వెంకటగిరిలో సీఎం జగన్ సభకు హాజరైన జనసందోహం







పోలేరమ్మ ఆశీస్సులతో
మళ్లీ జగనన్నే సీఎం

- వెంకటగిరి వాసుల కలల సాకారం
- జగనన్నకే ప్రజల మద్దతు
- జూన్ 4న ప్రమాణ స్వీకారం
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తి

వెంకటగిరి(సైదాపురం) : వెంకటగిరి గ్రామ శక్తి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించి అదే నెలలోనే జీవో విడుదల చేసిన గొప్ప నాయకుడు సీఎం జగనన్న అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జగనన్నకు వెంకటగిరి పోలేరమ్మ ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. ఆ తల్లి చల్లని దీవెనలతో మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం వెంకటగిరి పట్టణంలోని త్రిభువని సెంటర్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. జగనన్న అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు అందించి వారి గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. నేతన్న నేస్తం 5వ విడత నిధులు విడుదల సందర్భంగా వెంకటగిరికి వచ్చిన సమయంలో సీఎం ఇక్కడి ప్రజలకు వరాల జల్లు కురిపించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఒక్కో సచివాలయానికి రూ.50 లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించి స్థానికుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చారని వివరించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ వెళ్లేలా చేసి ప్రజల సమస్యలు తెలుసుకునేలా చేశారని తెలిపారు. ఈ క్రమంలో తాను 72 వేల ఇళ్లు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.

ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

వెంకటగిరి పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అమృత్ 2.0 కింద రూ.103 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. తద్వారా ప్రత్యేక పైపులైన్‌ను ఏర్పాటుచేసి తాగు నీటి కొరత లేకుండా చేస్తామని వెల్లడించారు. 102 ఎకరాల్లో నగర వనం ఏర్పాటుచేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించినట్టు తెలిపారు. కలువాయి మండలంలో 5 ఎకరాల్లో గురుకుల పాఠశాల మంజూరైందని, దానికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే తపనతో పని చేస్తున్న జగనన్నకు అండగా ఉండి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ చైర్మన్ వీబీ సాయికృష్ణ యాచేంద్ర, సర్వజ్ఞకుమార యాచేంద్ర, మాజీ జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకుడు కొడవలూరు ధనుంజయ రెడ్డి, నేతలు కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, బొలిగర్ల మస్తాన్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతు శారద తదితరులు పాల్గొన్నారు.

కేపీవీ కండ్రిగలో కరపత్రాలను అందజేస్తున్న దువ్వూరు, నాయకులు, చిలమానుచేనులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు





నాయుడుపేటలో కిలివేటి కుమార్తె దివిజ, దీపికకు స్వాగతం పలుకుతున్న స్థానికులు



జగనన్న గెలిస్తే గుమ్మం వద్దకే సంక్షేమం

- ఐదు పంచాయతీల్లో ఎమ్మెల్యే సంజీవయ్య పర్యటన
- కిలివేటి ప్రచారంలో అడుగడుగునా అపూర్వ ఆదరణ







నాయుడుపేటలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కట్టా సుధాకర్ రెడ్డి, చైర్ పర్సన్ దీపిక, మాంబట్టులో కిలివేటి, వేనాటికి గజమాలతో స్వాగతం, బేలిపేటలో ప్రచారం చేస్తున్న దివిజ, దీపిక

తడ: పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు గడపవద్దనే అందుకోవాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రజలను కోరారు. మండలంలోని కొండూరు, గ్రద్దగుంట, మాంబట్టు, వెండ్లూరుపాడు, కాదలూరు పంచాయతీల్లో కిలివేటి ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. మండల నాయకులంతా ఒక్కతాటిపై నిలిచి కిలివేటి వెంట నడవగా స్థానికులు హారతులు, పూల వర్షంతో స్వాగతం పలికారు. కిలివేటి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందరికీ అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రార్థించారు. సీనియర్ నాయకులు వేనాటి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పేదలకు మంచి చేయాలన్న వారసత్వంతో ముందుకెళుతున్న జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని కోరారు. ఎస్ఆర్ఐ చిల్లకూరు గోపిరెడ్డి మాట్లాడుతూ ఎక్కడో మారుమూల ఉన్న మాంబట్టు, చుట్టుపక్కల ప్రాంతాలు నేడు ప్రపంచ పటంలో నిలిచాయంటే ఇక్కడ రాజశేఖరరెడ్డి నెలకొల్పిన పారిశ్రామిక వాడలే కారణమని అన్నారు. నాడు పారిశ్రామిక ప్రగతితో పేదలకు అండగా నిలిస్తే నేడు సంక్షేమ పథకాలతో పేదలు తమ కాళ్లపై తాము నిలిచేలా జగన్ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని అన్నారు. వారు చేస్తున్న మంచి సేవలకు ముగ్దుడినై ఎన్నికల సమయంలో వారికి అండగా నిలిచేందుకు వచ్చానని చెప్పారు. ప్రజలందరూ వారు చేసిన మేలును మరువకుండా ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కే ఆర్ముగం, కే రఘురెడ్డి, గండవరం సురేష్‌రెడ్డి, తిరుమూరు రవిరెడ్డి, ఎం వెంకట కృష్ణారెడ్డి, ముత్తు సెంథిల్ కుమార్, ఎం మునీష్‌రెడ్డి, ఆర్‌కే సుందర్‌రెడ్డి, వేనాటి ప్రవీణ్‌రెడ్డి, చిల్లకూరు మునిరత్నంరెడ్డి, కిలివేటి విజయ్, కే నందారెడ్డి, ఉచ్చూరు మునుస్వామిరెడ్డి, మురుగన్‌రెడ్డి, వాసుమొదలియార్, పురుషోత్తం, శివకుమార్, తిరుమలైరెడ్డి, రమేష్‌రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలి

ఓజిలి: సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి యల్లంరాజు రాంప్రసాద్‌రాజు, సీనియర్ నేత యల్లంరాజు వెంకటరమణరాజు అన్నారు. మండలంలోని చిలమానుచేను గ్రామంలో ఆదివారం కిలివేటి సంజీవయ్యకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటికీ తిరిగి మహిళలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సుబ్బరాయులు, నాయకులు కొండూరు రామూర్తిరాజు, వెంకటేశ్వర్లు రాజు, శ్రీకాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పథకాలన్నీ కొనసాగిస్తూ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో

దొరవారిసత్రం: రాష్ట్రంలో అమల్లో ఉన్న పథకాలన్నీ కొనసాగిస్తూ సీఎం వైస్ జగన్ మేనిఫెస్టో ప్రవేశపెట్టినట్లు వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి అన్నారు. మినమనముడి, చందనముడి, శ్రీధనమల్లి, కేపీవీ కండ్రిగ గ్రామాల్లో ఆదివారం మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లిన నాయకులు కరపత్రాలు అందజేశారు. ప్రచారంలో నాయకులు బాబురెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మునస్వామినాయుడు, బాబునాయుడు, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాధకృష్ణనాయుడు, గోపిరెడ్డి, తిరుపాల్, బాబు, గోవర్ధన్, శివారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం తథ్యం


నాయుడుపేటటౌన్: ఎంత మంది జత కట్టి వచ్చినా వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం తథ్యమని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. నాయుడుపేట పట్టణంలో పాత వెంకటగిరి రోడ్డు వద్ద ఆదివారం వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని సుధాకర్ రెడ్డితోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వెడిచర్ల ప్రద్యుమ్న కుమార్ రెడ్డి, కలికి మాధవ రెడ్డి, వేణుంబాక లక్ష్మీ నారాయణ రెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి తదితర నాయకులతో కలసి ప్రారంభించారు. అనంతరం దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, టీడీపీ వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు.

సంజీవయ్యను గెలిపించండి


నిస్వార్థంగా ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కిలివేటి సంజీవయ్యను గెలిపించాలంటూ ఎమ్మెల్యే కుమార్తె కిలివేటి దివిజ, మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక ఓటర్లను కోరారు. వారు పట్టణంలో ఆదివారం సాయంత్రం వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. స్థానిక నాయకులు భవాన్ అనుదీప్, కళాచంద్ర, పాడి రవి, మేస్త్రీ రవి, పెద్దబ్బయ్య, చిన్నబ్బయ్య తదితరులతో కలసి ఇంటింటా వెళ్లి కరపత్రాలు అందించి ముమ్మరంగా ప్రచారం చేశారు. వృద్ధులు, యువత, మహిళలు సంజీవయ్య కుమార్తెతో ఆప్యాయంగా మాట్లాడి భరోసా అందించారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు చదలవాడ కుమార్, ఒట్టూరు కిషోర్ యాదవ్, నాయకులు బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, దార రవి, అన్నమేటి చంద్రారెడ్డి, గంధవల్లి సిద్దయ్య, మెస్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఆలీ, రాయపు శేఖర్, రహమతుల్లా, జిలాని, ఇస్మాయిల్ అమీర్, కౌన్సిలర్లు రాయపు సరితా, షేక్ జరీనాతోపాటు కరింభాయి చెంచయ్య, మద్దాలి సోమశేఖర్ రెడ్డి, కట్టా భవాని శంకర్ రెడ్డి, కట్టా కరుణాకర్‌రెడ్డి, కామిరెడ్డి మోహన్ రెడ్డి, కాకు జగదీష్ రెడ్డి, దొంతాల రాజశేఖర్ రెడ్డి, నల్లు కస్తూరయ్య, పేట చంద్రారెడ్డి, పాలూరు రాము, బాబి, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ రహమతుల్లా, కింగ్సవే జిలాని, షేక్ రఫీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుమార్తె సౌజన్య ప్రచారం


సూళ్లూరుపేట : పట్టణంలోని సూళ్లూరు, నాగరాజుపురం, బొగ్గుల కాలనీ ప్రాంతాల్లో నాగేశ్వరస్వామి ఆలయ చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రమణ్యంస్వామిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుమార్తె కిలివేటి సౌజన్య ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరు పద్మ మిల్టన్, కౌన్సిలర్ ముత్తుకూరు లక్ష్మమ్మ, సూళ్లూరు ప్రాంత నాయకులు పొన్నా చిన్నయ్య, వంకా చంద్రయ్య, అమరావతి పాల్గొన్నారు.




కేపీవీ కండ్రిగలో ఎస్టీ కాలనీకి చెందిన మహిళల ప్రచారం



చందనముడిలో నాయకులు, కార్యకర్తల ప్రచారం



సూళ్లూరులో ప్రచారం చేస్తున్న కిలివేటి సౌజన్య



కొండూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

సంక్షేమాన్ని చూసి ఆదరించండి

సూళ్లూరుపేట రూరల్ : పేదలకు జరిగిన సంక్షేమాన్ని చూసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. మండలంలోని సుగ్గుపల్లి, వెలగలపొన్నూరు, మంగానెల్లూరు పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఆదివారం సాయంత్రం ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

ప్రచారంలో బుల్లితెర నటుడు

గ్రామాల్లో సాగిన ఎన్నికల ప్రచారంలో బుల్లితెర నటుడు రియాజ్ ప్రచారంలో ఆకట్టుకున్నారు. తనదైన శైలిలో మాట్లాడి అందరినీ నవ్వించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ప్రచార రథంపై ముందు కూర్చొని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని సూచించారు. భారీ మెజారిటీతో జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని సూచించారు.





షార్ కాలనీల్లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, బుల్లి తెర నటుడితో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య

షార్‌లో కాలనీల్లో ముమ్మర ప్రచారం

శ్రీహరికోటలోని షార్‌లేబర్ కాలనీల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముమ్మర ప్రచారం చేశారు. శబరి, సీఎల్‌సీ, లేబర్ కాలనీల్లో ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, వేనాటి రామచంద్రారెడ్డి, బాబురెడ్డి, జెట్టి వేణు, మందా దేవేంద్రరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, దామతోటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలయ్యా.. అసలేం చెబుతున్నావయ్యా!

- అర్థంకాక తలలు పట్టుకున్న జనం
- పట్టణంలో స్తంభించిన ట్రాఫిక్
- బస్సులు రాకపోవడంతో ఇబ్బందులు

సూళ్లూరుపేట : టీడీపీ నాయకుడు, సినీ నటుడు బాలకృష్ణ ఎన్నికల ప్రచారంలో ఏం మాట్లాడుతున్నారో అర్థంకాక జనం తలపట్టుకున్నారు. ఆయన ఆదివారం పట్టణంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం నిర్వహించిన ర్యాలీతో పట్టణంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. హోలీక్రాస్ సెంటర్ నుంచి పట్టణంలోకి బస్సులు అనుమతించక పోవడంతో హైవే మీద దిగి ఆటోల్లో వెళ్లాల్సివచ్చింది. ట్రాఫిక్ పూర్తిగా ఆపేసి హైవే మీద, శ్రీహరికోట రోడ్డు మీదకు మళ్లించారు. హోలీక్రాస్ సెంటర్‌నుంచి టీడీపీ నాయకులు వాహనాలు ఆపేసి నానా రచ్చ చేశారు. అక్కడి నుంచి బస్టాండ్ సెంటర్ దాకా బజారు వీధులగుండా ర్యాలీ రావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయింది. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో వాహనం మీదనుంచి బాలయ్య మాట్లాడారు. అయితే ఆయన ఏం మాట్లాడుతున్నారో.. ఏదో చెప్పాలనుకుని ఇంకేదో చెప్పడంతో సభకు విచ్చేసిన జనానికి అర్థం కాలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని విమర్శిస్తుండగానే జనం వెనుదిరిగారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నెలవల విజయశ్రీని గెలిపించాలని సైకిల్‌గుర్తుకు ఓటేయాలని చెప్పారేగానీ, బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ పేరు కూడా చెప్పలేదు. దీంతో విధిలేక చివరికి బీజేపీ అభ్యర్థి వరప్రసాద్ స్వయంగా ఆయనకు చెవిలో చెప్పి తన పేరును ప్రకటించుకున్నారు.



మాట్లాడుతున్న బాలకృష్ణ